# సంపాదకీయం

## గ్రీన్‌లాండ్‌లో ట్రంప్‌కి కావలసిందేమిటి?

ప్రపంచ భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకం, వెనక్కి తగ్గేది లేదంటున్నారు ట్రంప్. వెనిజువెలా తర్వాత ట్రంప్ గ్రీన్‌లాండ్‌పై కన్నేయడంతో ప్రపంచం నివ్వెరపోతోంది. ఇదిలా ఉంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓ వైపు యూరప్ దేశాలతో వ్యాపారం కోసం ఒప్పందాలు చేసుకుంటూ.. మరోవైపు వారిపైనే సుంకాలు విధిస్తానని బెదిరింపులకు దిగడంతో ట్రంప్‌కు ఆయా దేశాలు షాకిచ్చాయి. అమెరికాతో కుదుర్చుకుంటున్న ట్రాన్స్ అట్లాంటిక్ వాణిజ్య ఒప్పందానికి బ్రేక్ వేశాయి. వెనెజువెలా అధ్యక్షుడు మదురోపై దాడిచేసి ఎత్తుకొచ్చిన ఘటనను వారికి గుర్తు చేస్తున్నారు. అయితే యూరప్ దేశాలు మాత్రం ఈ బెదిరింపులకు లొంగేందుకు సిద్ధంగా లేవు. దీంతో గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ బెదిరింపులకు నిరసనగా..యూరోపియన్ పార్లమెంట్ అమెరికాతో గత జులైలో సంతకం చేసిన వాణిజ్య ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపేసింది. ట్రంప్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ మధ్య గతజులైలో వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇయు వస్తువులపై అమెరికా సుంకాలను 15 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించారు. బ్లాక్ అమెరికన్ ఎగుమతులపై సుంకాలను కూడా తగ్గించారు.అయితే ఇప్పుడు గ్రీన్‌లాండ్ కబ్జా కోసం చేస్తున్న ప్రయత్నాలతో తాజా పరిణామాలు ట్రంప్‌కి షాకిచ్చాయనే చెప్పాలి. ఆర్కిటిక్ ద్వీపమైన గ్రీన్‌లాండ్‌లో మోహరింపు కోసం దళాలను పంపిన యూరోపియన్ దేశాలపై ట్రంప్ అదనంగా 10% సుంకాన్ని ప్రకటించారు. జూన్ 1 నుండి ఇది 25 శాతానికి పెరుగుతుందని, గ్రీన్‌లాండ్ పూర్తి కొనుగోలు కోసం ఒక ఒప్పందం కుదిరే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. గ్రీన్‌లాండ్ పేరు వెనుక కారణం చారిత్రక మార్కెటింగ్ వ్యూహంగానే భావించాలి. దీనిపేరుకు విరుద్ధంగా ఇది నాలుగింట మూడు వంతులు మంచుతో కప్పబడి ఉంది, అయినప్పటికీ పురాతన కాలంలో పచ్చగా ఉండేదని, ప్రస్తుతం ఖనిజ వనరులు, వ్యూహాత్మక ప్రాముఖ్యత, పునరుత్పాదక ఇంధన వనరులు వంటి కారణాల వల్ల దీనికి ప్రాముఖ్యత పెరిగింది. గ్రీన్‌లాండ్ ప్రాంతం ఆర్కిటిక్ ప్రాంతంలో ఉన్నందున, ఇది అమెరికాకు రక్షణ వ్యూహాల్లో ముఖ్యమైనది. ఇక్కడ విలువైన ఖనిజాలు అంటే గ్రాఫైట్, లిథియం, టైటానియం వంటివి, రత్నాలు విరివిగా లభిస్తాయి. ప్రపంచంలోనే అత్యధిక శాతం పునరుత్పాదక ఇంధనాన్ని ముఖ్యంగా జలవిద్యుత్‌కి ఇది ఎంతో ఉపయోగకరమయింది. ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపం, డెన్మార్క్ రాజ్యానికి స్వయం 1979లో డెన్మార్క్ దీనికి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించింది. ప్రపంచంలోని అతి పెద్ద దీవి ఇది. అంటార్కిటికా తరువాత అత్యధికంగా ఐస్‌పొరతో నిండిన భూభాగం ఇదే. ట్రంప్ గ్రీన్‌లాండ్ స్వాధీన హెచ్చరికల నేపథ్యంలో తాము డెన్మార్క్ యూనియన్‌లోనే కొనసాగుతామని గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడెరిక్ నీల్సన్ విస్పష్ట ప్రకటన చేశాడు. అమెరికా, డెన్మార్క్‌లలో ఏ దేశంతో కొనసాగుతారని తమకు ఎంపిక అవకాశం ఇస్తే తాము యూరోపియన్ యూనియన్‌లో భాగంగానే ఉంటామన్నారు. అంతర్జాతీయ సంబంధాలను ఎప్పుడూ కూడా ఒక వ్యాపార ఒప్పందంగా భావించడం ట్రంప్ వైఖరిని స్పష్టం చేసింది. ఎవరైతే తన నిర్ణయాలకు మద్దతు ఇస్తారో వారికి సుంకాల నుంచి రాయితీలు ఇవ్వడం, వ్యతిరేకించే వారిపై పెనాల్టీలు వేయడం అనే ఎక్స్ఛేంజ్ లాజిక్‌ను ఆయన అనుసరిస్తున్నాడు. జాతీయ భద్రత అనే కార్డును ట్రంప్ ఇక్కడ బలంగా వాడుతున్నాడు. ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనా ఉనికి పెరుగుతున్న సమయంలో గ్రీన్‌లాండ్ అమెరికాకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై నూక్‌లో చరిత్రలోనే అతిపెద్ద నిరసనలు చెలరేగాయి. 'గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదు' అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంస్కృతిని, స్వయం ప్రతిపత్తిని కాపాడుకుంటామని గ్రీన్‌లాండ్ వాసులు స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌కు మద్దతుగా ఆ దేశంలో యూరోపియన్ కంట్రీస్ తమ సైనిక సిబ్బందిని మోహరించాయి. జర్మనీ 13 మంది సిబ్బందితో కూడిన నిఘా బృందాన్ని పంపింది. నార్వే ఇద్దరు సైనిక సిబ్బందిని, నెదర్లాండ్స్ ఒక నావికాదళ అధికారిని గ్రీన్‌లాండ్‌కు పంపాయి. అదే విధంగా యుకె కూడా ఒక సైనిక బృందాన్ని గ్రీన్‌లాండ్‌కు తరలించింది. ఫ్రాన్స్ 15మంది, స్వీడన్ ముగ్గురు, ఫిన్లాండ్ ఇద్దరు సైనికులను పంపాయి. యూరోపియన్ యూనియన్ దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా గ్రీన్‌లాండ్‌లో సైన్యాన్ని మోహరించడం ప్రపంచ దేశాల్లో కొత్త చర్చకు దారితీసింది.

### కేదార్‌నాథ్, బద్రీనాథ్

# ఎంట్రీ ఫర్ హిందూస్ ఓన్లీ

**న్యూఢిల్లీ, జనవరి 27:** ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయ ప్రవేశాలపై కీలక ప్రకటన వెలువడింది. ఈ రెండు ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించాలని బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతిపాదించింది. మతపరమైన సంప్రదాయాలను కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కమిటీ ఛైర్మన్ తెలిపారు. విశ్వాస కేంద్రాలైన ఈ ధామ్‌లలోకి తమ విశ్వాసాన్ని గౌరవించేవారినే అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదన త్వరలో బోర్డు ముందుంచనున్నారు. దీనికి బోర్డు ఆమోదం లభిస్తుందని భావిస్తున్నారు.దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్ , బద్రీనాథ్ ఆలయాల్లోకి ఇకపై కేవలం హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. హిందువులు కాని వారు ఈ ఆలయాల్లోకి ప్రవేశించడానికి వీలు లేకుండా నిషేధం విధించాలని.. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతిపాదించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. ఈ విషయాన్ని స్వయంగా బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ బీకేటీసీ ఛైర్మన్ ధ్రువీకరించారు. హరిద్వార్‌లోని కుంభమేళా ప్రాంతంలో 105 ఘాట్‌లలో హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించాలని ప్రతిపాదన వచ్చిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం.బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలతో పాటు.. బీకేటీసీ పరిధిలోకి వచ్చే మరో 47 ఆలయాల్లో కూడా హిందువులు కాని వారిని ప్రవేశించకుండా నిషేధం విధించేలా చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తోంది. ఈ ప్రతిపాదనను త్వరలో బీకేటీసీ బోర్డు ముందు ఉంచే అవకాశం ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, చాలా మంది భాగస్వాములు దీనికి మద్దతు ఇస్తున్నారు.బీకేటీసీ ఛైర్మన్



మీడియాతో మాట్లాడుతూ, హిందువులు కానివారిని నిషేధించాలనే ప్రతిపాదన చాలా కాలం నుంచి ఉందని తెలిపారు. "దీనిని ఆదిశంకరాచార్యుల కాలం నుంచీ పాటిస్తున్నారు. మతపరమైన సంప్రదాయాలను కాపాడుకోవడంలో తప్పులేదని మేము భావిస్తున్నాము," అన్నారు. "చారిత్రాత్మకంగా, హిందువులు కాని వారి ప్రవేశం ఆలయాలలో నిషేధించబడింది," అని ఆయన తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ని ఉటంకిస్తూ, మతపరమైన వర్గాలకు తమ వ్యవహారాలను నిర్వహించుకునే హక్కు ఉందని, కాబట్టి ఈ నిర్ణయం తీసుకోవడానికి కమిటీకి పూర్తి హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. "హిందువులు కానివారు" అనే పదాన్ని తప్పుగా అర్థం చేసుకోకూడదని కూడా ఆయన స్పష్టం చేశారు. "మా విశ్వాసాన్ని గౌరవించేవారు స్వాగతించబడతారు. ఈ ధామ్‌లు పర్యాటక కేంద్రాలు కావు, అవి విశ్వాస కేంద్రాలు," అని ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం హరిద్వార్‌లోని 105 ఘాట్‌లలో హిందువులు కాని వారి ప్రవేశాన్ని నిషేధించడం గురించి ఆలోచిస్తోంది. అలాగే, హరిద్వార్, రిషికేశ్‌లను 'సనాతన పవిత్ర నగరం'గా ప్రకటించాలని కూడా పరిశీలిస్తోంది. హరిద్వార్ అర్ధ కుంభమేళాతో ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని, 1916లో గంగా సభ వ్యవస్థాపకుడు మదన్ మోహన్ మాలవ్యతో జరిగిన ఒప్పందంలోని నిబంధనలను కూడా దీనికి ఉపయోగించుకోవచ్చని వర్గాలు తెలిపాయి.ఈ ప్రతిపాదనలు భక్తులలో చర్చనీయాంశంగా మారాయి. ఆలయాల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఇది పర్యాటకులను, ఇతర మతాల వారిని ఎలా ప్రభావితం చేస్తుందో చూడాలి. ఈ విషయంలో భవిష్యత్తులో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# 400 కోట్ల బ్లాక్ మనీ..

**బెంగళూరు, జనవరి 27:**కర్ణాటక-గోవా సరిహద్దులోని చోర్లా ఘాట్ అడవుల్లో గతేడాది అక్టోబరులో జరిగిన ఓ చోరీ ఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. గోవా నుంచి కర్ణాటక మీదుగా మహారాష్ట్రకు వెళు_న్న రెండు భారీ కంటైనర్లను గుర్తుతెలియని ముఠా అడ్డుకుని, అందులోని భారీ నగదును దోచుకెళ్లింది. శ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దోపిడీ జరిగిన మూడు నెలల వరకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఇటీవల నాసిక్‌కు చెందిన సందీప్ పాటిల్ అనే వ్యక్తి తాను కిడ్నాప్‌కు గురయ్యానని, దోపిడీ గురించి తెలుసుకున్నందుకే తనను బంధించారని ఫిర్యాదు చేయడంతో ఈ మెగా ధూమ్ దోపిడి బయటపడింది.ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న మహారాష్ట్ర ప్రభుత్వం ఎస్పీ స్థాయి అధికారినేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా బెల్గాం పోలీసులు కూడా ఈ విచారణలో చేరారు. మూడు రాష్ట్రాల పోలీసులు ఇప్పుడు ఆ మాయమైన కంటైనర్ల కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఒక హవాలా ఆపరేటర్‌తో సహా ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.ఈ దోపిడీ వెనుక కేవలం దొంగలే కాదు, కొందరు పోలీసు అధికారులు , ఒక ప్రముఖ మత గురువు ఉన్నట్లు



ప్రచారం జరుగుతోంది. కంటైనర్లను అడ్డుకున్న ముఠాకు పోలీసులే సహకరించారని, అసలు బాధితుడు ఎవరో కూడా స్పష్టంగా తెలియకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. థానేకు చెందిన ఒక బిల్డర్‌కు చెందిన పాత నోట్లను మార్పిడి చేసే క్రమంలో ఈ దోపిడీ జరిగినట్లు సిట్ అనుమానిస్తోంది. అయితే బాధితుడు బయటకు వచ్చి ఫిర్యాదు చేయకపోవడం ఈ కేసులో అతిపెద్ద మిస్టరీగా మారింది.బెల్గాం పోలీసులు నాసిక్ వెళ్లి నిందితులను విచారించేందుకు అనుమతి కోరారు. అయితే, ఆ దోపిడీ నగదు నిజంగానే 400 కోట్లా లేక అంతకంటే ఎక్కు? అన్నది ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. సంఘటనా స్థలం మూడు రాష్ట్రాల సరిహద్దులో ఉండటంతో, నిందితులు ఎక్కడ నగదును దాచారనే దానిపై క్లూస్ కోసం సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకూ బయటకు వచ్చిన సమచారం చాలా తక్కువ. ఇంకా చాలా బయటకు రావాల్సి ఉంది. గుట్టుగా ముగిసిపోతుందా.. ప్రజలకు తెలిసేలా బయటపెడతారా అన్నది మాత్రం ఇంకా ఎవరికీ తెలియదు.

# ముంబై పాలిటిక్స్‌లో జెన్ జీ హవా..

## ఏకంగా 12 మంది కార్పొరేటర్ల విజయం

**ముంబై, జనవరి 27:**ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల ఫలితాలు సరికొత్త రాజకీయ ఒరవడికి నాంది పలికాయి. ఈసారి ముంబై ఓటర్లు అనుభవజ్ఞుల కంటే ఉత్సాహవంతులైన యువతకే మొగ్గు చూపారు. 2026 బీఎంసీ ఎన్నికల్లో ఏకంగా 12 మంది జెన్‌జీ అభ్యర్థులు కార్పొరేటర్లుగా విజయం సాధించి కౌన్సిల్ హాల్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ఇందులో 22 ఏళ్లకే కార్పొరేటర్‌గా ఎన్నికై కశిష్ ఫుల్వారియా చరిత్ర సృష్టించారు.ఆసియాలోనే అత్యంత ధనిక కార్పొరేషన్ అయిన ముంబై బీఎంసీ ఎన్నికలు.. గత కొన్నిరోజులుగా దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. ఎన్నికలు ముగిసినా మేయర్ ఎన్నిక పెండింగ్‌లో ఉండటంతో అందరి దృష్టి ఇప్పుడు ముంబై మేయర్ ఎవరు అనే దానిపై పడింది. మేయర్ సీటును జనరల్ మహిళకు కేటాయించారు. అయితే ఈ బీఎంసీ ఎన్నికల్లో 12 మంది యువ జెన్‌జీ అభ్యర్థులు కార్పొరేటర్లుగా గెలిచి సంచలనం సృష్టించారు. బీజేపీకి చెందిన 22 ఏళ్ల కశిష్ ఫుల్వారియా అతి పిన్న వయస్కురాలైన కార్పొరేటర్‌గా రికార్డు నెలకొల్పారు.89 సీట్లతో బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలవగా.. త్వరలో ముంబైకి జనరల్ కేటగిరీ నుంచి మహిళా మేయర్ పీఠం దక్కనుంది. యువ రక్తం రాకతో ముంబై పాలనలో కొత్త మార్పులు రానున్నాయి. మరోవైపు.. ముంబై మున్సిపల్ చరిత్రలోనే అతి పిన్న వయస్కురాలైన కార్పొరేటర్‌గా 22 ఏళ్ల కశిష్ ఫుల్వారియా రికార్డు సృష్టించారు. బీజేపీ తరపున వార్డు నంబర్ 151 (చెంబూరు/కుర్లా) నుంచి పోటీ చేసిన కశిష్ ఫుల్వారియా.. తన సమీప ప్రత్యర్థిపై ఘన విజయం సాధించారు. మాజీ కార్పొరేటర్ రాజేష్ ఫుల్వారియా కుమార్తె అయిన కశిష్ ఫుల్వారియా.. ప్రస్తుతం ఎంబీఏ చదువుతున్నారు. సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తి పలికి.. టెక్నాలజీ సాయంతో వార్డు సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈసారి గెలిచిన యువ కార్పొరేటర్లలో కేవలం రాజకీయ వారసులే కాకుండా.. ఉన్నత విద్యావంతులు కూడా ఉండటం విశేషం. వీరిలో హోమియోపతి డాక్టర్ సమన్ అజ్మీ (29), జ్యువెలరీ డిజైనర్ దిశా యాదవ్ (29), ఎంబీఏ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. మొత్తం 227 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో బీజేపీ 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించగా.. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 65, ఏకనాథ్ షిండే శివసేన 29 స్థానాలను దక్కించుకున్నాయి. లాటరీ ప్రకారం.. ఈసారి ముంబైకి జనరల్ కేటగిరీ మహిళ నుంచి మేయర్ ఎంపిక కానున్నారు. మెజారిటీ స్థానాలను దక్కించుకున్న బీజేపీ-షిండే కూటమి నుంచి ఒక మహిళా నేత ముంబై మేయర్‌గా బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. ఫిబ్రవరిలో జరగనున్న మేయర్ ఎన్నికల కోసం అప్పుడే ముంబైలో రాజకీయ సమీకరణాలు వేడెక్కాయి.తమ కార్పొరేటర్‌కే మేయర్ పదవి వస్తుందని బీజేపీ నేతలు భావిస్తుండగా.. గత కొన్ని దశాబ్దాలుగా ముంబై మేయర్ పీఠం శివసేనకే ఉందని.. అందుకే ఆ అవకాశం తమకే ఇవ్వాలని.. అప్పుడే తమది నిజమైన శివసేన అని అంతా భావిస్తారని షిండే శివసేన వర్గం పట్టుబడుతోంది. దీంతో మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనేది ఇంకా ఉత్కంఠగానే మారింది.

# నేడు లాలా లజపత్ రాయ్ జయంతి

## స్వతంత్ర సమరయోధుడు,పంజాబ్ కేసరి లాలా లజపత్ రాయ్

లాలా లజపత్ రాయ్ భారత్ కు చెందిన స్వతంత్ర సమరయోధుడు,రచయిత మరియు రాజకీయనాయకుడు. పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జనవరి 28, 1865 జన్మించి , నవంబరు 17, 1928న బ్రిటిష్ వారి దాడి కారణంగా చికిత్స పొందుతూ మరణించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ రాజ్కు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలిచిపోయాడు. ఇతడిని భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును ఇచ్చారు. ఇతను పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాల్ (లాలా లజపత్ రాయ్), బాల్ (బాలగంగాధర తిలక్), పాల్ (బిపిన్ చంద్రపాల్) త్రయం, ఆకాలంలో లాల్-బాల్-పాల్ గా ప్రసిద్ధి. వీరిలో ఆయన ఒకడు. 1928 లో భారతదేశ పర్యటనకు వచ్చిన సైమన్ విచారణ సంగము (సైమన్ కమిషన్ ) ను వ్యతిరేకించుతు లలా లజపతిరాయి చేసిన ఆందోళన బ్రిటిష్ ఇండియా చరిత్రలో చాల ప్రముఖమైనది. 1920-30 దశాబ్దములో జాతీయకాంగ్రెస్సు వారి మెత్తదనపు మితవాద సిద్ధాంతమును విడనాడి తీవ్రజాతీయవాదు లలో లాలా లజపతిరాయి ప్రముఖుడు. లాలాలజపతిరాయ్ మరణాంతరం బ్రిటీష్ వారిని ఎలాగైన దెబ్బతీయాలని నిర్ణయించుకున్న




భగత్ సింగ్ ఆ ప్రతీకారేచ్ఛతోనే భగత్ సింగ్ బృందం స్కాట్ అనుకుని శాండర్స్ అనే అధికారిని హత్య చేశారు. ఆయన స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమం మరింత ఉధృతమై కొన్నేళ్లకు దేశాన్ని వదిలి బ్రిటీష్ పాలకులు వెళ్లకతప్పలేదు. "నేను మరణించవచ్చు కానీ.. నానుండి వెలువడే ప్రతీ నెత్తురు చుక్క నుంచి లక్షలాది స్వాతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారు" అన్న లాలాజీ మాటలు అక్షర సత్యాలయ్యాయి.

# అంత పెద్ద శిక్షా..ఆవేదనలో ఖమ్మం టీచర్

**ఖమ్మం, జనవరి 27:**ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ టీచర్ గౌతమి ఇన్?స్టాగ్రామ్ రీల్స్ వ్యవహారం వివాదాస్పదమైంది. పాఠశాల పనివేళల్లో పాఠాలు చెప్పకుండా.. ప్రైవేటు సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ వీడియోలు తీసినందుకు అధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. ఈ చర్యపై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనవుతూ మరో వీడియో విడుదల చేశారు. 'నేనేమీ గంజాయి అమ్మలేదు, ఎవరినీ చంపలేదు.. తెలియక చేసిన తప్పుకు ఇంతలా ట్రోలింగ్ చేస్తారా?" అంటూ కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్య చేసుకోవాలన్నంత బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠినంగా ఉంటామని అధికారులు హెచ్చరించగా.. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సోషల్ మీడియా మోజులో పడటం సరికాదని నెటిజన్లుఅభిప్రాయపడుతున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల గదిని సోషల్ మీడియా వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలతో సస్పెన్షన్?కు గురైన ఉపాధ్యాయురాలు గౌతమి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే కారణంతో విద్యాశాఖ అధికారుల నుంచి కఠిన చర్యలు ఎదుర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు ఎలాంటి ప్రైవేటు వ్యాపార ప్రకటనల్లో నటించకూడదు. కానీ.. గౌతమి తన ఇన్ స్టాగ్రామ్ ఖాతా ద్వారా పలు ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ రీల్స్ చేశారనే ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా పాఠశాల పని వేళల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సోషల్ మీడియా పనుల్లో నిమగ్నమవ్వడంపై ఉన్నతాధికారులు గతంలోనే ఆమెను హెచ్చరించారు. అయినప్పటికీ ఆమె తీరులో మార్పు రాకపోవడంతో.. విధి నిర్వహణలో క్రమశిక్షణారాహిత్యం కింద ఆమెను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెన్షన్ వార్త బయటకు వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న విపరీతమైన ట్రోలింగ్?పై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాజాగా ఆమె మరో వీడియో విడుదల చేస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. 'నేనేమైనా గంజాయి విక్రయించానా..? లేక ఎవరినైనా హత్య చేశానా..? కేవలం తెలియక చేసిన చిన్న తప్పుకే నన్ను ఇంతలా అవమానిస్తారా..? అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.తనపై వస్తున్న విమర్శలను తట్టుకోలేకపోతున్నానని.. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తప్పును క్షమించి తనకు మరో అవకాశం ఇవ్వాలని ఆమె అధికారులను వేడుకున్నారు. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ విధులను గాలికి వదిలేయడం తప్పని కొందరు అంటుంటే.. ఆమె ఆవేదనను గమనించి మానవతా దృక్పథంతో క్షమించాలని మరికొందరు కోరుతున్నారు. ఏదేమైనా.. విద్యావ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు సామాజిక మాధ్యమాల వినియోగంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ ఘటన ఒక పాఠంగా నిలిచింది.

# కేబినెట్ లో కోల్డ్ వార్

- మొదటి పేజీ తరువాయి

నష్టం జరిగిపోయింది. ప్రభుత్వ పారదర్శకతపై మచ్చ పడింది. వాస్తవానికి సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీకి టెండర్ దక్కకుండా చేసేందుకే భట్టి విక్రమార్క ఈ నిబంధన తెరపైకి తెచ్చారనేది ఆరోపణ. అంటే రేవంత్ కేబినెట్ లోని ఇద్దరు మంత్రుల మధ్య ఆధిపత్యపోరుకు ఇది నిదర్శనం.ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరించిన తీరు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తన కేబినెట్ మంత్రుల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాల్సింది పోయి, రేవంత్ రెడ్డి దీనిని రెండు మీడియా సంస్థల వార్ గా అభివర్ణించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. రెండు మీడియా హౌజ్ ల గొడవలోకి మమ్మల్ని లాగొద్దు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి తగవనే విమర్శలు వస్తున్నాయి.వాస్తవానికి, ఇది మీడియా సంస్థల మధ్య గొడవ కాదు. తన కేబినెట్ లోని నెంబర్ 2 స్థానంలో ఉన్న మంత్రి తీసుకున్న నిర్ణయం తప్పు అని తెలిసినప్పుడు ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకుని సరిదిద్దాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపైన ఉంటుంది. కేబినెట్ లో ఇద్దరి మధ్య వివాదం రేగినప్పుడు, ఇద్దరినీ కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలి. కానీ ఆ పని చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని



స్పష్టమవుతోంది.నైనీ బ్లాక్ ఇష్యూలో ప్రభుత్వం ఇరకాటంలో పడడంతో, ప్రజల దృష్టిని మళ్లించడానికి పాత కేసులను తెరపైకి తెస్తున్నారనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ ఇష్యూను మళ్ళీ చర్చల్లోకి తీసుకురావడం ద్వారా నైనీ బ్లాక్ వివాదాన్ని అణచివేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇది సమస్యను పరిష్కరించడం కాకుండా, కేవలం డ్యామేజ్ కంట్రోల్ కోసం చేస్తున్న రాజకీయ విన్యాసంగా కనిపిస్తోంది.నైనీ బ్లాక్ వ్యవహారం రేవంత్ రెడ్డి టీమ్ లోని గందరగోళాన్ని బహిర్గతం చేసింది. కేబినెట్ లోని ఆధిపత్య పోరును సకాలంలో సర్దుబాటు చేయకపోవడం వల్లే ఇది ఇంతటి వివాదానికి దారితీసింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మీడియా చాటున దాక్కోకుండా, పాలనలో పారదర్శకతను, మంత్రుల మధ్య ఐక్యతను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే డొల్లతనం అనే ముద్ర ప్రభుత్వానికి శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది.

# మంత్రుల భేటీ..
# తప్పేముందున్న మహేష్ గౌడ్

**హైదరాబాద్, జనవరి 27:**హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సోమవారం రాత్రి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రులు ఉత్తమ్?కుమార్?రెడ్డి, శ్రీధర్?బాబు, అడ్లూరి లక్ష్మణ్? భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం దేశంలో లేని సమయంలో నలుగురు మంత్రులు సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. లోక్?భవన్?లో గవర్నర్? నిర్వహించిన 'ఎట్? హోం' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రులు అక్కడ నుండి నేరుగా ప్రజాభవన్?కు వెళ్లారు. సీఎం రేవంత్ అమెరికాలో లీడర్ షిప్ కోర్సు చేసేందుకు వెళ్లిన సమయంలో మంత్రులు భేటీ కావడంపై విపక్షాలు భిన్నంగా స్పందిస్తున్నాయి.ఈ భేటీలో మంత్రులు రాష్ట్ర రాజకీయ పరిణామాలు, త్వరలో జరగనున్న మున్సిపల్? ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అదే రోజు మధ్యాహ్నం జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్?రెడ్డి మంత్రి ఉత్తమ్? నివాసానికి వెళ్లి కలిశారు. నిజామాబాద్? లోక్?సభ కి మున్సిపల్? ఎన్నికల పార్టీ ఇన్?ఛార్జిగా ఉత్తమ్? ఉన్నారు. జగిత్యాల కూడా అదే పరిధిలో ఉండటంతో జీవన్?రెడ్డి భేటీలో చర్చించిన విషయాలను డిప్యూటీ సీఎం భట్టికి మంత్రి ఉత్తమ్ వివరించినట్లు సమాచారం.మున్సిపల్? ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో మంత్రుల మధ్య అంతర్గత విభేదాల పరిష్కారంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశంపై మంత్రులు చర్చించారు. పంచాయతీ ఎన్నికల కంటే ఎక్కువ స్థాయిలో పార్టీ విజయం సాధించడానికి వ్యూహాలకు పదునుపెట్టారు. వీటితో పాటు ఇటీవల కాంగ్రెస్ మంత్రుల మధ్య వివాదాస్పదమైన సింగరేణి సంస్థకు చెందిన నైనీ బొగ్గు గని టెండర్ల రద్దుపై సాగుతున్న ప్రచారంపై సైతం



చర్చించి ఉంటారు. టెండర్ల కేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసమే, ఆరోపణలు రాగానే ప్రభుత్వం నైనీ టెండర్లను రద్దు చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులకు వివరించారు. కేవలం ఈ టెండర్ కోసమే సైట్ విజిట్ సర్టిఫికెట్ తీసుకురాలేదని, గతం నుంచి ఉందన్నారు.తెలంగాణ మంత్రులు నలుగురు అత్యవసర భేటీపై నెలకొన్న రాజకీయ ఉత్కంఠపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో నలుగురు మంత్రులు సమావేశం కావడంలో ఆశ్చర్యం లేదన్నారు. సీఎం అందుబాటులో లేనప్పుడు పాలనాపరమైన అంశాలపై మంత్రులు చర్చించుకోవడంలో తప్పులేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా సాగడానికి మంత్రుల మధ్య సమన్వయం అవసరం. అందులో భాగంగానే భట్టితో ముగ్గురు మంత్రులు భేటీ అయ్యారని అభిప్రాయపడ్డారు.భట్టి నేతృత్వంలో మంత్రుల సమావేశం వెనుక ఎటువంటి రాజకీయ కుట్రలు లేవని, కేవలం రాష్ట్ర పరిస్థితులు, ప్రభుత్వ ప్రాధాన్యతలపై చర్చించేందుకే భేటీ అయ్యారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేబినెట్ మంత్రుల మధ్య సమన్వయం ఉండటం వల్ల పరిపాలనలో జాప్యం జరగదని, అపార్థాలు ఉండవన్నారు. ప్రజలకు సేవలు అందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పార్టీ భావిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాతే రాష్ట్ర పరిస్థితులపై సమగ్ర సమీక్ష జరుగుతుందని, అనంతరం హైకమాండ్?కు నివేదిక సమర్పిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పకొచ్చారు.

## కాంగ్రెస్ ట్రాప్ లో
# గులాబీ దళం...

- మొదటి పేజీ తరువాయి

పక్కా ట్రాప్ లోకి లాగేసినట్లు కనిపిస్తోంది. అగ్రనేతలంతా న్యాయపరమైన చిక్కులు, విచారణల నుంచి ఎలా బయటపడాలనే దానిపైనే దృష్టి పెట్టడంతో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని గాలికొదిలేశారు. దీనివల్ల కిందిస్థాయి నాయకులకు సరైన దిశానిర్దేశం కరువైంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అత్యవసరమైన ఆర్థిక సాయం విషయంలో కూడా పార్టీ అగ్రనేతల నుంచి ఎలాంటి హామీ అందకపోవడం, కేడర్?లో నైరాశ్యాన్ని నింపుతోంది. అంతా మీరే చూసుకోండి అని కిందిస్థాయి నేతలకు వదిలేయడం, పరోక్షంగా వారిని నిస్సహాయులను చేయడమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడనుంది. ఫిబ్రవరి రెండో వారం నాటికే ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యేలా ప్రభుత్వం పావులు కదుపుతోంది. తీరా షెడ్యూల్ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ మేల్కొన్నా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. కాంగ్రెస్ అప్పటికే అభ్యర్థుల ఖరారు, ప్రచార పర్వంలో ముందుండగా, బీఆర్ఎస్ మాత్రం ఆఖరి నిమిషంలో అభ్యర్థుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. కేడర్?ను సమన్వయం చేసుకునే



సమయం కూడా వారికి చిక్కనివ్వకుండా కాంగ్రెస్ తన వ్యూహాన్ని అమలు చేస్తోంది.ఈ ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ అగ్రనేతలు వార్డులు, కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో కూడా వ్యక్తిగత ఆసక్తి చూపిస్తూ బాధ్యతలు పంచుకున్నారు. కానీ, బీఆర్ఎస్ అగ్రనేతలు మాత్రం కోర్టులు, నోటీసుల చుట్టూ తిరుగుతుండటంతో పార్టీ క్యాడర్ కు దిశానిర్దేశం లేకుండా పోయింది. తాము రాజకీయం కంటే కేసులకే ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చిందని, కాంగ్రెస్ తమను తెలివిగా బుక్ చేసిందని బీఆర్ఎస్ గ్రహించే లోపే ఎన్నికలు ముగిసిపోతాయి. శత్రువును యుద్ధరంగంలో కాకుండా, ఆలోచనల్లోనే ఓడించాలి అన్నట్లుగా కాంగ్రెస్ వేసిన ఈ ఎత్తుగడ బీఆర్ఎస్?ను కోలుకోలేని దెబ్బ తీసేలా ఉంది. ఒక పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతున్న ఈ పరిణామాలు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలకు దారితీసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

# ఎవరీ సృజన్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

బంధుత్వం ఉంది. ఇలా అటు ప్రతిపక్షం, ఇటు అధికార పక్షం రెండింటితోనూ ఆయనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.సృజన్ రెడ్డి పేరు మొదట ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ప్రాచరంలోకి వచ్చింది. ఈ కేసులో ఈడీ, సిబిఐ సోదాలు జరిగినప్పుడు ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. అప్పట్లో బీఆర్ఎస్ అగ్రనేతలకు అత్యంత సన్నిహితుడిగా, ఆ పార్టీ ఆర్థిక మూలాల్లో కీలక వ్యక్తిగా ఆయనపై ఆరోపణలు వచ్చాయి. రాజకీయ వర్గాల్లో కొందరు ఆయన్ని ఒక చిన్న చేపగా అభివర్ణిస్తే, మరికొందరు మాత్రం తెరవెనుక చక్రం తిప్పే "కింగ్?పిన్" అని విశ్లేషిస్తుంటారకాంట్రాక్టుల విషయానికి వస్తే, సృజన్ రెడ్డికి చెందిన సంస్థలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ ప్రాజెక్టులను దక్కించుకున్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టుల్లో ఆయన సంస్థలు కీలక పాత్ర పోషించాయి. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల వేల కోట్ల విలువైన పనులు ఆయనకు దక్కాయని విపక్షాలు ఆరోపించేవి. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత కూడా సృజన్ రెడ్డి హవా తగ్గకపోవడం గమనార్హం. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆయనకు సంబంధించిన కంపెనీలు కొన్ని కాంట్రాక్టుల్లో పాలుపంచుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏ పార్టీ అధికారంలో ఉన్నా, తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడంలో ఆయన చూపుతున్న నేర్పు రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేస్తోంది. నిజానికి సృజన్ రెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాలకు, వ్యాపారాలకు మధ్య ఉండే వంతెన లాంటి వారు. ఏ ప్రభుత్వం ఉన్నా తమ పనులు జరుపుకోగల సామర్థ్యం ఉండటం వల్లే వీరికి అన్ని పార్టీల్లోనూ స్నేహితులు ఉంటారు. కానీ బీఆర్ఎస్ ఇప్పుడు రేవంత్ ను టార్గెట్ చేయడానికి సృజన్ రెడ్డిని అస్త్రంగా వాడుకోవడమే సంచలనంగా మారింది.

# ధరణి..కథ
# ఇంతింత కాదయా..

- మొదటి పేజీ తరువాయి




తర్వాత ధరణి స్కాంలపై సీరియల్ నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో పెద్ద ఎత్తున రాజకీయ దుమారాన్ని రేపడం ఖాయంగా కనిపిస్తోంది.

**ఆడిట్ కు రెడీ అవుతున్న ప్రభుత్వం**

ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై రాష్ట్రవ్యాప్తంగా మిగతా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కేరళ కేంద్రంగా పనిచేసే సంస్థతో ఇప్పటికే.. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఆ ఆడిట్ పూర్తైందని.. ఆ నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు.కాగా, పేదలకు చెందిన ఇంచు భూమి కూడా అక్రమార్కులకు దక్కకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 5,500 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లు నిష్పక్షపాతంగా భూ సర్వేలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కాగా, భూ భారతి స్కీమ్ కింద, రోవర్ టెక్నాలజీని ఉపయోగించి భూమి కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. అందుకోసం సర్వేయర్లకు ఆధునికమైన రోవర్స్ సామగ్రి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు.నక్షా లేని 5 గ్రామాల్లో పైలట్ ఇప్పటికే సర్వే నిర్వహించామని, ఇందులో ఖమ్మం జిల్లాలోని ములుగుమాడు కూడా ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలులేని 413 గ్రామాల్లో మొదటి విడత సర్వే చేస్తామన్నారు. ఈ భూ సర్వేను విడతలవారీగా పూర్తిచేస్తామని.. భూముల మ్యాప్?తో పాటు భూధార్ నంబర్లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్లు ఉపయోగపడతారని మంత్రి పొంగులేటి తెలిపారు.భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్?కు మాత్రమే పరిమితం చేయకుండా డీసెంట్రలైజ్డ్ చేశామన్నారు మంత్రి. ఇలా చేయడం వల్ల చాలా వరకు సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని మంత్రి చెప్పారు. అయితే భూభారతి రిజిస్ట్రేషన్లలో భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలను మంత్రి ఖండించారు. రూ. 1000 – రూ. 15000 కోట్ల స్కామ్ ఆరోపణలు అసత్యం అని చెప్పారు.ధరణి వ్యవస్థలో అవకతవకల కారణంగా రిజిస్ట్రేషన్ లో రూ. 3.90 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి.. సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టామని తెలిపారు.

# కవితను కంట్రోల్ చేయడం ఎలా

- మొదటి పేజీ తరువాయి

పట్టించుకోవటం లేదని, పెద్ద కాంట్రాక్టర్ ను కాపాడేందుకు గుంటనక్క ప్రయత్నం చేస్తోందన్నారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తప్పులే చేయనట్లు మాట్లాడటం విచిత్రంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. . గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సృజన్ రెడ్డికి సింగరేణి కాంట్రాక్ట్ లు ఇచ్చారని, అప్పుడు రేవంత్ రెడ్డి బావమరది అని గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్ చేసిన విమర్శలకు విలువ లేకుండా పోతుంది.కవిత లక్ష్యం హరీశ్ రావు, సంతోష్ రావులు కావచ్చు. తన తండ్రి కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖ బయటకు రావడానికి వారే కారణమని భావించడంతో పాటు తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంలో వీరి ప్రమేయం ఉందని గట్టిగా నమ్ముతున్న కవిత వారిని వదిలిపెట్టేలా కనిపించడం లేదు. కవిత విమర్శలు ఏ మాత్రం ప్రభావం చూపవని అనుకోవడం తప్పే అవుతుంది. కేసీఆర్ కుమార్తెగా ఆమె బీఆర్ఎస్ చేసే ఆరోపణలపై చాలా ప్రభావం ఉంటుందని నేతలు ఇప్పటికే భయపడిపోతున్నారు. కవితను కంట్రోల్ చేయడానికి కేసీఆర్ ఇప్పటి వరకూ ప్రయత్నం చేయకపోవడంతో ఇక రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సయితం బీఆర్ఎస్ కు నష్టం చేకూరుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.

# వారానికి 5 రోజులు పని కావాలి

## స్తంభించిన బ్యాంకింగ్ సేవలు

**ముంబై, జనవరి 27:**వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్?తో దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్?బీయూ) పిలుపు మేరకు జరిగిన ఈ సమ్మెతో బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగదు డిపాజిట్లు, విత్?డ్రాయల్స్, చెక్కు క్లియరెన్సులు వంటి రోజువారీ లావాదేవీలు నిలిచిపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దేశంలోని దాదాపు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. గుజరాత్?లోని వడోదర, పశ్చిమ బెంగాల్?లోని కూచ్?బెహార్, ఉత్తరప్రదేశ్?లోని ఘాజీపూర్, ఛత్తీస్?గఢ్?లోని రాయ్?పూర్ సహా అనేక నగరాల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఐదు రోజుల పని విధానం కోసం ప్రభుత్వానికి చాలాసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు."ఈరోజు సమ్మెలో దేశవ్యాప్తంగా 8 లక్షల మందికి పైగా ఉద్యోగులు పాల్గొంటున్నారు. 2015 నుంచి మా డిమాండ్ పెండింగ్?లోనే ఉంది. ఎల్ఐసీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే వారానికి 5 రోజుల పనివిధానం అమలవుతోంది. బ్యాంకుల్లోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు" అని ఓ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు.ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఆరు నెలల్లోనే 5 రోజుల పనిదినాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండేళ్లు గడిచినా ఆ హామీ నెరవేరలేదని పాట్నాలో ఉద్యోగులు తెలిపారు. "ఆర్?బీఐ, నాబార్డ్, సెబీ వంటి సంస్థలన్నీ 5 రోజులే పనిచేస్తున్నాయి. మాకు మాత్రం ఎందుకు అమలు చేయడం లేదు?" అని వారు ప్రశ్నించారు. యూపీలోని ఘాజీపూర్ జిల్లాలో దాదాపు 250 బ్యాంకులకు చెందిన 10,000 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో సుమారు రూ.150 కోట్ల విలువైన లావాదేవీలు నిలిచిపోయాయి. ప్రభుత్వ హామీ నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించి పెద్ద ఎత్తున గెలిపించండి



**మధిర:**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించి పెద్ద ఎత్తున గెలిపించండని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారుజ మంగళవారం అయన మధిరలో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అంతా ఉమ్మడి కుటుంబంలో భావించి ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండని అన్నారు.అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా ప్రపంచంతో పోటీ పడేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు 6000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. తెలంగాణ రాష్ట్రం నగర రాజ్యాంగ అభివృద్ధి చెందుతుంది ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించాం . హైదరాబాద్ బయట మున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాం. రేర్ రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సిపాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె..

**విశాఖపట్నం:**భారతదేశవ్యాప్తంగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొన్నారు. తమ న్యాయ సమతమైన డిమాండ్ వారానికి ఐదు రోజులు పని దినాన్ని అమలు చేయమని విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటల నుండి ఒంటి గంట వరకు విశాఖ బ్యాంకు ఉద్యోగులు అధికారులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విశాఖజిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అచ్చుతారావు ప్రారంభించారు.అచ్చుతారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఉద్యోగులను, అధికారులను, కార్మికులను అందరి న్యాయ సమ్మతమైన చట్టపరమైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఆదానీ అంబానీలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. దేశ స్వతంత్రం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, దుర్మార్గమైన నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్నుల కను సన్నుల్లో నడుస్తున్న ప్రభుత్వాన్ని, ఉద్యోగ కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడకపోతే దీర్ఘకాలిక పోరాటం నిర్వహిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యు ఎఫ్ బి యు కన్వీనర్ ఆర్ వసంతరావు, ఏఐటీసీ జిల్లా నాయకులు పడాల గోవింద, నెయ్యల నాగభూషణరావు, సత్యనారాయణ తదితర బ్యాంకు ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులతో దోచుకుంటున్నారు.. అంతా దొంగలే: కోమటిరెడ్డి



**నల్లగొండ, జనవరి 27:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్ లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'.. 'నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్?లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.

### బి ఎం ఎస్ ఆర్ ఏ నల్గొండ జిల్లా

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చీకటి వెలుగు ప్రతినిది నల్గొండ జనవరి 26:** బి ఎం ఎస్ ఆర్ ఏ (భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్) నల్గొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక రోజున స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో జరిగిన బి ఎం ఎస్ ఆర్ ఏ (బిఎంఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్) అనుబంధ సంస్థ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి:రామ్మోహన్ జీ , బి ఎం ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు:పప్పుల సురేష్ ,రాష్ట్ర కార్యదర్శి:జనగాం సురేష్ ,బిఎంఎస్ జిల్లా కార్యదర్శి:అశోక్ రెడ్డి హాజరయ్యారు.

**నూతన కార్యవర్గం:**

అధ్యక్షులు :వల్లందాస్ జగదీశ్వర్ కార్యదర్శి :పిల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి :భూపతి శ్రీనివాస్ ఉప అధ్యక్షులు:దాసరి ఉమా మహేశ్వర్, చిలుక సతీష్ రెడ్డి, జినుకుల వెంకటేశ్వర్లు ఉప కార్యదర్శులు:కోయ శేఖర్ రెడ్డి, చాట్ల యాదగిరి, ఆవుల నరేష్

సోషల్ మీడియా కన్వీనర్ :మిర్యాల గణేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# గుంపు మేస్త్రికీ ప్రధాన గూఢచారియే సంతోష్ రావు

## ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి:కవిత



**హైదరాబాద్:**నిజామాబాద్ లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కవిత మాట్లాడుతూ గుంపు మేస్త్రికీ ప్రధాన గూఢచారియే సంతోష్ రావు. కేసీఆర్ తినే ఇడ్లి సమాచారాన్ని కూడా రేవంత్ రెడ్డికి చేరవేసే వ్యక్తే ఆయన. తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉందని అన్నారు.కేసీఆర్ కు ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు. పోలీసులు నిజాయితీగా పనిచేస్తే సంతోష్ రావు కు కచ్చితంగా శిక్ష పడుతుంది. నేను చెప్పిన దయ్యాల్లో మొదటి దెయ్యం సంతోష్ రావే. ఆయనకు హరీష్ రావు, కేటీఆర్ లు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు. గంజాయి, డ్రగ్స్ ముఠాలకు తగిన గుణపాఠం చెప్పాలి. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తున్నా. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు దూరం కావటానికి కారణం సంతోష్ రావు. గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి వారు బయటకు రావటానికి కూడా ఈ సంతోష్ రావే కారణమని ఆరోపించారు.సంతోష్ రావు ను సిట్ పిలవటం మంచిదే. కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమే. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు తమ పని తాము చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఒక్కోసారి మన నీడ కూడా మన కళ్లను కప్పే పరిస్థితి వస్తుంది. ఉద్యమకారులను కేసీఆర్ కి దూరం చేసిన పాపం కచ్చితంగా ఈ దుర్మార్గుడికి తగులుతుందని అన్నారు.నిజామాబాద్ కు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి కొంచెం క్రిటికల్ గా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉంది. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోంది. డ్రగ్స్, గంజాయి ఫ్రీ చేస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ దురదృష్టమేమిటంటే గ్రామాల్లో కూడా ఫ్రీ గా గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితి వచ్చింది. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారు. దీని కారణంగా మా ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉంటుంది. గృహహింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియా పై వారి ప్రతాపం చూపాలి. అదే విధంగా ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి. వాళ్లకు ట్రైనింగ్ లో గన్ ఫైరింగ్ ఉంటుంది. కానీ వెపన్స్ ఇవ్వటం లేదని అన్నారు.

# మేడారంలో బస్ స్టాండ్



**వరంగల్, జనవరి 27:**మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో శాశ్వత బస్టాండ్? నిర్మిస్తామని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ప్రకటించారు. జాతర కోసం ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ లో 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. భక్తుల రద్దీని తట్టుకునేందుకు 4 వేల ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు, ఇవి ప్రయాణికులను నేరుగా గద్దెల సమీపం వరకు తీసుకెళ్తాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం మేడారం బస్సులకు కూడా వర్తిస్తుంది. అదనంగా.. ములుగులో రూ.5 కోట్లతో బస్టాండ్, ఏటూరునాగారంలో రూ.7 కోట్లతో బస్ డిపో నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో పర్యటించిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ , పంచాయతీరాజ్ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల రవాణా సౌకర్యాల కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్?ను వారు ప్రారంభించారు. మేడారం జాతర సమయంలో భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆర్టీసీ ప్రతి ఏటా తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేస్తోంది. అయితే.. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మేడారంలో శాశ్వత బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతర కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ లో భక్తుల సౌకర్యార్థం 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు.దీనివల్ల ప్రయాణికులు తోపులాట లేకుండా క్రమపద్ధతిలో బస్సుల కోసం వేచి ఉండవచ్చు. ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే జాతర కోసం ప్రాథమికంగా 4 వేల బస్సులను కేటాయించారు. భక్తుల రద్దీ పెరిగితే ఈ సంఖ్యను మరింత పెంచుతామని మంత్రి తెలిపారు. సాధారణంగా జాతర సమయంలో వాహనాలను దూరంగా నిలిపివేస్తారు.. కానీ ఆర్టీసీ బస్సులను మాత్రం భక్తుల సౌకర్యార్థం గద్దెల సమీపం వరకు అనుమతిస్తారు.మేడారం పరిసర ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ములుగులో రూ. 5 కోట్లతో అత్యాధునిక బస్టాండ్?ను, ఏటూరునాగారంలో రూ. 7 కోట్లతో కొత్త బస్?డిపోను నిర్మిస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మేడారం జాతరకు వచ్చే మహిళా భక్తులకు కూడా వర్తిస్తుంది. అంటే మహిళలు ఉచితంగా బస్సుల్లో మేడారం చేరుకోవచ్చు. మరోవైపు.. మేడారంలో భక్తులు అమ్మవార్లకు సమర్పించే బెల్లం (బంగారం) విషయంలో కొన్ని ఆంక్షలుఅమలులో ఉన్నాయి.గుడుంబా తయారీకి బెల్లం తరలిపోకుండా ఉండాలని ఎక్సైజ్ అధికారులు ఆధార్ కార్డు వివరాలు అడుగుతున్నారు. దీనివల్ల కొన్ని చోట్ల భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత శనివారం ఒక్కరోజే సుమారు 2 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకోవడం జాతర విశిష్టతను చాటుతోంది. ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయం ఈ జాతరపై సమగ్ర పరిశోధన చేయాలని నిర్ణయించింది.

## వేధింపులపై లిన చర్యలు



**సీపీ సజ్జనార్ భరోసా**

ఎవరైనా వేధింపులకు గురైతే మౌనంగా భరించవద్దని, పోలీసుల అండ ఎప్పుడూ ఉంటుందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆడపిల్లలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. 9490616555 నంబరుకు వాట్సప్ ద్వారా లేదా 100కు డయల్ చేస్తే తక్షణ స్పందన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## రౌడీషీట్ తెరిస్తే ఆరు నెలలకోసారి సమీక్ష తప్పనిసరి:హైకోర్టు



**హైదరాబాద్:**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తులపై రౌడీషీట్ తెరిస్తే, ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిరంతరాయంగా రౌడీషీట్ కొనసాగించడం చెల్లదని జస్టిస్ ఎన్. తుకారాంజీ తీర్పు వెలువరించారు. 2008లో నమోదు చేసిన రౌడీషీట్ ను రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఖలీద్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. పిటిషనర్ పై కేసులు లేకపోయినా రౌడీషీట్ కొనసాగించడం అన్యాయమని న్యాయవాది వాదించగా, ఏడు కేసుల్లో నిందితుడిగా ఉన్నారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. అయితే, రౌడీషీట్ కొనసాగింపు చెల్లదని హైకోర్టు తేల్చి, పోలీసులు రికార్డుల్లో నమోదు చేయాలని, కొనసాగించాలో లేదో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

# జీవన్ రెడ్డిని లైట్ తీసుకుంటున్న కాంగ్రెస్



**కరీంనగర్ జనవరి 27:**తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త, పాత నేతల మధ్య వార్ ఊపందుకున్నట్లు కనిపిస్తుంది. అయితే మిగిలిన చోట్ల కొంత నేతలు కామ్ గా ఉన్నప్పటికీ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పెత్తనం చేసే వారిని ఉపేక్షించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన సంజీవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన అప్పటి నుంచి తన అసంతృప్తిని వెళ్లగక్కుతూనే ఉన్నారు. అయినా రాష్ట్ర నాయకత్వం కానీ, కేంద్ర నాయకత్వం కానీ పట్టించుకోవడం లేదు. దీంతో ఇక సమయం వచ్చినప్పుడల్లా జీవన్ రెడ్డి తన అసహనాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నారు. తాను రాజీ పడేది లేదని జీవన్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు హెచ్చరికలు పంపుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడు జీవన్ రెడ్డి ప్రస్తుతం పార్టీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గాంధీ భవన్ వేదికగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వ అహంపై దెబ్బకొడుతున్నాయి. ఒకప్పుడు రేవంత్ రెడ్డికి గట్టి మద్దతుదారుగా నిలిచిన జీవన్ రెడ్డి, నేడు అదే నాయకత్వం తనను విస్మరించడంపై భగ్గుమంటున్నారు. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన తన వంటి సీనియర్లను గౌరవించడంలో రాష్ట్ర నాయకత్వం విఫలమైందనే భావన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి అసంతృప్తి మాత్రమే కాదు, పార్టీ అంతర్గత క్రమశిక్షణకు జరుగుతున్న పెద్ద డ్యామేజ్.జీవన్ రెడ్డి ఆగ్రహానికి ప్రధాన కారణం ఆయన సొంత నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు. జగిత్యాలలో ఆయన ఎవరిపైన దశాబ్దాలుగా పోరాటం చేశారో, అటువంటి నేతలను ఆయనకు కనీసం సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేర్చుకోవడం జీవన్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాకుండా, నియోజకవర్గంలో పాత శత్రువులకే పెత్తనం అప్పగించడం ఆయన రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. తన రాజకీయ ఆసక్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర నాయకత్వం, ఆయనను పక్కన పెట్టేయడం సీనియర్ నేతకు మింగుడుపడటం లేదు.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను కూడా తనకు ఇబ్బందికరంగా ఉన్న నేతలకే అప్పగించడం జీవన్ రెడ్డికి అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. పార్టీలో తనను ఒంటరిని చేస్తున్నారనే ఉద్దేశంతో, ఆయన ఇప్పుడు పార్టీకి ఎంత నష్టం చేయాలో అంతా బహిరంగంగానే చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కేడర్ అయోమయంలో పడటం, సీనియర్ నేతలే రోడ్డెక్కడం ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతోంది.జీవన్ రెడ్డి వంటి కీలక నేతను బుజ్జగించడంలో, తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకోకపోగా, వారిని కించపరిచేలా వ్యవహరించడం వల్ల పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం జరిగే అవకాశం ఉంది. జీజీవన్ రెడ్డి అసంతృప్తిని తగ్గించకపోతే జగిత్యాలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని కొంత మంది సీనియర్లు అంటున్నారు.జీవన్ రెడ్డి తరచూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంపైన కూడా విరుచుకుపడుతున్నారు. నిజమైన కాంగ్రెస్ నేతలను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దూరం పెట్టారని, ఇది భవిష్యత్ లో పార్టీ ఎదుగుదలకు మంచిది కాదని చెబుతున్నారు. తాజాగా ఆయన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని కూడా బహిష్కరించి వెళ్లిపోయారు. ఆ సమావేశానికి ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ ను ఆహ్వానించడమే పెద్దాయన కోపానికి కారణం. దీంతో జీవన్ రెడ్డి తాను అనుకున్నది మీడియా ముందు కక్కేసి బయటకు వెళ్లిపోయారు. నిజానికి జీవన్ రెడ్డికి సీనియర్ నేతగా పార్టీ అన్యాయం చేసిందనే చెప్పాలి. పార్టీ కష్టకాలంలో జెండా వదలకుండా అట్టిపెట్టుకుని బీఆర్ఎస్ పై పోరాటం చేసిన జీవన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పదవిలేకుండానే ఇప్పటి వరకూ గడిపారు.ఇక వేచి చూసి లాభం లేదని భావించిన పెద్దాయన వాయిస్ పెంచినట్లు కనపడుతుంది. దీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టడంపై ఆయన వర్గం సీరియస్ గా ఉంది. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జీవన్ రెడ్డి ఇక తాడో పేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఆయన ఇక కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందని పర్షటీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. మరి జీవన్ రెడ్డిని బుజ్జగించే వారు కూడా ప్రస్తుతం రాష్ట్ర నాయకత్వంలో లేకపోవడంతో ఆయనకు ఢిల్లీ హైకమాండ్ పిలిచి హామీ ఇస్తేనే కాస్త శాంతించే అవకాశముంది. లేకుంటే మాత్రం కాంగ్రెస్ కు నష్టమే.

Printed, Published & Owned by **KANDI SURYA NARAYANA,** Printed at Parthasarathi Offset Printers, Prakasham Bazar, Nalgoda - 508 001, T.G
Editor : **KANDI SURYA NARAYANA,** D.No. 5-6-109/B1, Bottuguda Nalgonda-508 001, T.G. Cell : 98480 52327, , **Email : cheekativelunewsdaily@gmail.com**